తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :237 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 10 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

## కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

### రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు

దాని బదులు అమెరికాలో చేరాలని సూచన

వాషింగ్టన్,డిసెంబర్9తెలుగు వెలుగు:



అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలైతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి. ఈసందర్భంగా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారుల గురించి

వివరాలు 2లో

# ఇక నుంచి డిసెంబర్ 9 ననే తెలంగాణ ఆవిర్భావం

### తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు





- ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## దొంగలతో రేవంత్ దోస్తీ

### అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి



రాహుల్ గాంధీ అదానీని వ్యతిరేకిస్తే

ప్రాణాలకు తెగించి రాష్ట్రం

సాధించిన మహోన్నతుడు కేసీఆర్

రేవంత్ సపోర్టు చేస్తాడా..?

అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను

ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:

వివరాలు 2లో

## మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్

ముంబై, డిసెంబర్9 తెలుగు వెలుగు:



మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఆయన ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు అజిత్ పవార్, ఏకనాథ్ షిండే, ఇతర బీజేపీ నేతలు ఆయనకు సపోర్టు ఇచ్చారు. స్పీకర్ పోస్టు కోసం మహా వికాశ్ అగాధీ కూటమి నామినేషన్ దరఖాస్తు చేయలేదు. ప్రతిపక్ష నేత ఎన్నిక అంశంలో స్పీకర్ నర్వేకర్ పాత్రపై అందరి దృష్టి ఉన్నది. అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి 10 శాతం కన్నా తక్కువ సీట్లు ఉన్నాయి. దీంతో ప్రతిపక్ష నేత హోదాను ఇస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 2022లో తొలిసారి నర్వేకర్ స్పీకర్‌గా నియమితుడయ్యారు. శివసేన ఎమ్మెల్యేలు అనర్హత పిటీషన్లు దాఖలు చేసిన సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తాజాగా ముగిసిన మహా అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి 288 సీట్లలో 230 సీట్లు దక్కాయి. మహా వికాశ్ అగాధికి 46 సీట్లు వచ్చాయి.



## బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలు

రెచ్చగొట్టే ప్రకటనలకు

స్పందించాల్సిన అవసరం లేదు

విదేశీ శక్తులు ఆక్రమిస్తే

భారతీయులు ఊరుకుంటారా?

కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా

బెంగాల్ కట్టుబడి ఉంది

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

తెలుగు వెలుగు ప్రతినిధి

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు.

వివరాలు 2లో

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

### నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం

న్యూఢిల్లీ,డిసెంబర్9తెలుగు వెలుగు:



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు.

వివరాలు 2లో

## పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

### అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్9 తెలుగు వెలుగు :

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన

వివరాలు 2లో



తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## ఎంత మందని కనాలో కూడా
# మీరే నిర్ణయిస్తారా?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది.

సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా

పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షించాలి.

## ఇకనుంచి డిసెంబర్ 9ననే
# తెలంగాణ ఆవిర్భావం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,డిసెంబర్9 తెలుగు వెలుగు:**

డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## కెనడా, మెక్సికోలకు
# ట్రంప్ చురకలు

మొదటిపేజీ తరువాయి

ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టుకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక పరిస్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిస్తానని వ్యాఖ్యానించారు. డ్రీమర్ ఇమిగ్రెంట్స్' విషయంలో ఓ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. ఇక, తాను అధికారంలోకి వచ్చిన తొలి రోజే క్యాపిటల్ భవనంపై దాడి కేసును ఎదుర్కొంటున్న 900 మందికి క్షమాభిక్ష పెడతానని ట్రంప్ సూచన ప్రాయంగా వెల్లడించారు. అంతకుముందు 2020లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత.. 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందని సమాధానమిచ్చారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా
# సంజయ్ మల్హోత్రా

మొదటిపేజీ తరువాయి

శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## భారత అంతర్గత వ్యవహారాల్లో
# విదేశీ సంస్థల ప్రమేయం

### కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ కు సంబంధాలు
### జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
### కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది.ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, ఇది గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

## బంగ్లాదేశ్‌లో కొందరు చేసే
# రెచ్చగొట్టే ప్రకటనలు

మొదటిపేజీ తరువాయి

అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

## పార్లమెంట్ ఎదుట
# ఎంపీల ఆందోళన

మొదటిపేజీ తరువాయి

ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

## దొంగలతో
# రేవంత్ దోస్తీ

మొదటిపేజీ తరువాయి

దొంగలతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు. ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యను పరిష్కరించాలని కంగ్టి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి సత్తయ్య గారికి వినతి పత్రం అందజేత

శ్రీయుత గౌరవనీయులైన మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, గారికి నమస్కరించి వ్రాయునది.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 09**

విషయం:: ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుండి మినహాయింపు మరియు పంచాయితీ కార్యదర్శుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం గురించి పై విషయం పురస్కరించుకొని తమరికి తెలియజేయునది ఏమనగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయినప్పటికి మాపంచాయితీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలో సమాచార సేకరణలో భాగంగా , ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ, ఆన్లైన్ సర్వేలు, డిజిటల్ కార్డులు, కులగణన, ఆర్థిక సర్వే, ఎస్ఆర్ఎస్, ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక మొదలైన వాటి నిర్వాహణకు సన్నాహాలు అధ్యయనాలు చేస్తోంది. ఇట్టి సర్వేలను క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ విజయవంతంమైన సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాం కానీ పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి వీధి నిర్వాహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటు ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యలతో పాటు తీవ్రమైన పనిభారంతో ఆర్థికంగా, మానసికంగా కృంగి పోతున్నారు. పంచాయితీ రాజ్ శాఖకు సంబంధం లేని పలు రకాల పనులు, సర్వేలు చేసిస్తుంది. మా ద్వారా నాణ్యమైన వివరాలు, సమాచారం అందుతున్నప్పటికీ మా సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం ఏ విధమైన చర్చలకు అవకాశం కల్పించకపోవడం శోచనీయం. ఈ తరుణం లో మా సమస్యల పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యచరణ ప్రకటన విడుదల చేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము. 1. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాలం పూర్తి చేసుకుని గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలం పరిగణిస్తూ జీఓ, జారీ చేయాలి. 2. పంచాయతీ కార్యదర్శుల పొరుగు సేవల నియామకం (ఔట్సోర్సింగ్) విధానం రద్దు పరుస్తూ ప్రస్తుతం ఓపీఎస్ లుగా పని చేస్తున్న వారిని వారు నియామకం పొందిన నాటి నుంచి సర్వీసును పరిగణిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మారుస్తూ వెంటనే క్రమబద్ధీకరణ చేయాలి.కోటాలో ఎంపికైన 58 మంది జేవీఎన్లను తొలగించినారు వారిని వెంటనే విధుల్లోకి తీసుకుని వారి క్రమబద్ధీకరించాలి.గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికా ఆరంభం నుంచి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా నుంచి గ్రామ పంచాయతీ నిర్వహణ ఖర్చులు చేస్తున్నాము అప్పులు చేస్తున్నాము. విధుల లేమి పై ఉన్నత అధికారుల దృష్టికి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవుట గ్రామ పంచాయతీల నిర్వహణ ఏలా నేయాలో తెలియక తీవ్రమైన మానసిక ఆందోళన పడుతున్నారు. కావున పెండింగ్ బిల్లులు నిధులు వెంటనే విడుదల చేయాలి. 3. ఉపాధిహామీ పథకంలో పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షకులుగా ఉండాలి. సామాజిక తనిఖీలో బాధ్యులను వేయరాదు. ఫీల్డ్ అసిస్టెంట్లులను పంచాయితీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే నియమించాలి. 4. విధి నిర్వాహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్రేషియా చెల్లించి కారుణ్య నియామకాలు చేపట్టాలి. 5. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మెటర్నిటీ సెలవుల జీతాలు పిఎస్ మరియు ఓపిఎస్ లయొక్క జీతాలు చెల్లించగలరని కోరుతున్నాను. 6. గత మూడు నెలలుగా ఎటువంటి సెలవులు లేకుండా నిర్విరామంగా పనిస్తున్న మాతో సెలవు దినాలలో పనిచేయించవద్దని కోరుతున్నాము అని ఈరోజు పంచాయతీ కార్యదర్శుల సంఘం వినతి పత్రం అదించడం జరిగింది



# తెలంగాణ తల్లి నూతన ఆవిష్కరణ..

**తెలుగు వెలుగు ప్రతినిధి**



నూతనంగా పెట్టే తెలంగాణ తల్లి విగ్రహం బాగాలేదని.మార్చారని. గగ్గులు పెడుతున్న బి ఆర్ఎస్ నాయకులారా.. తెలంగాణ తల్లి విగ్రహం అంటే ఇలానే ఉండాలని. ఏమైనా రాజ్యాంగంలో ఉందా,మీ బిఆర్ఎస్ నాయకులకు నచ్చేటట్టుఉంటే,నాలుగు కోట్ల ప్రజలకు నచ్చినట్టని ఎలా అంటారు.తెలంగాణ అంటేనే సాదా పిదా,పేదలు ఎక్కువ ఉన్న రాష్ట్రం, అలాంటి ప్రజలకు చిహ్నంగా సాదా పీదాగా ఉన్న నూతనంగా ఏర్పాటు చేసే విగ్రహమే బాగుందని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారని మీకు తెలుసా..అయినా మీ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం. మీరు టిఆర్ఎస్ నాయకులు తప్ప,ఏ ఒక్క పార్టీ నాయకులైన దండలు వేశారా,ఆరాధించారా... ప్రతిపక్ష పార్టీలకు, తెలంగాణలో నాలుగు కోట్ల ప్రజలకు లేని అభ్యంతరం మీకే ఎందుకో,ఏ..నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటయితే. మీ చరిత్ర ఏమైనా కనుమరుగై పోతుందేమో అని కలవర పడుతున్నారా... నరసింహ నాయుడు సుగూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెబ్బేరు

## కరాటే ఛాంపియన్షిప్లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యా భారతి పాఠశాల విద్యార్థులు

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 9**

మంచిర్యాల జిల్లా తాండూర్ ట్రైక్స్ంిడోలో విద్యా భారతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలలో బహుమతులను సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు ఈనెల 8వ తారీకు ఆదివారం రోజున లక్షెట్టిపేట్లో జరిగిన 4వ స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలలో మంచిర్యాల జిల్లా తాండూరు మండలం విద్యా భారతి పాఠశాల వివరాలు 9 సంవత్సరం కటాస్ విభాగంలో కోట లక్ష్మీ నిహారిక గోల్డ్ మెడల్,10 సంవత్సరాల కటాస్ విభాగంలో పులగం నందిత గోల్డ్ మెడల్,13 సంవత్సరాల కటాస్ విభాగంలో కామని నక్షత్ర దీపిక గోల్డ్ మెడల్,11 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో రాజ్ పురోహిత్ ధన రూప్ సింగ్ బ్రాంజ్ మెడల్, 12 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో సార్ల మోక్షిత్ గోల్డ్ మెడల్ ,కస్తూరి శివ చరణ్ బ్రాంజ్ మెడల్, 13 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో గంధశ్రీ విశ్వక్ తేజ్ కు గోల్డ్ మెడల్ సాధించారు.విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ ప్రిన్సిపల్ సరోజినీ పీఈటీలు ఉపాధ్యాయుల బృందం మరియు ప్రెసిడెంట్ చిరంజీవి, కరాటే మాస్టర్ సెక్రెటరీ రాజేష్ , ఇన్స్ట్రక్టర్ ఇప్ప శ్రావణి విద్యార్థులను అభినందించారు.



# వై శాఖపూర్ సోనియమ్మ 78వ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం పెబ్బేర్ మండలం వైశాఖపూర్ లో నిర్వహించారు పెబ్బేర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య కాంగ్రెస్ నాయకులు కావలి గోవింద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గ్రామం లో కేక్ కట్ చేసి పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి కృష్ణయ్య,పుట్ట ఉషాన్,నాగరాజు, హనుమంతు,యాదయ్య, రాములు,తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 9**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్షిప్ లో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఐ ఎన్ టి యు సి ఆఫీసులో ఘనంగా వేడుకలు నిర్వహించారు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించిన సోనియా గాంధీ ని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరిచిపోరు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సాలిగం బానయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ రత్నాకర్ రావు మాజీ సింగిల్ విండో దామోదర్ రెడ్డి బై మొగిలి సోనియాగాంధీ వీరాభిమాని మాజీ సర్పంచ్ మామిడాల రాజేష్ సీనియర్ నాయకులు కాపర్తి సుభాష్ యూత్ నాయకులు పుట్ట శ్రీనివాస్ కుశనపల్లి లక్ష్మణ్ షేక్ మమ్మద్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ నూతన కమిటీ ఎన్నిక

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుని గా లాల్ కుమార్ మాదిగ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 09**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు.తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ ఆధ్వర్యంలో తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుని గా లాల్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు,బాన్సువాడ సాయిలు మాదిగ,ఎర్రోళ్ల అంజయ్య మాదిగ,ప్రధాన కార్యదర్శిగా లింగోల యాదయ్య మాదిగ,కార్యదర్శిలు చిలుక గంగారాం భాస్కర్,మనోహర్,ఏసన్న నియమించారు.ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులుగా విజయ్ సాయిలు రాజు నవీన్ సాయిలు రవి మల్లయ్య యేసు భాస్కర్,పవన్ కుమార్,శరణప్ప,యాదయ్య, ఎన్నికయ్యారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ కన్వీనర్ గా అలిగే జీవన్ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని విమర్శిస్తే హెచ్చరించారు.నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఖేడ్ ్ల కన్వీనర్ కు శాలువా తో ఘనంగా సన్మానం చేశారు.శ్రీను, సాల్మన్,ఏవన్, శ్రీనివాస్,మొగులయ్య, యాదయ్య, బాలయ్య మహారాజ్,జబ్బ సాయికుమార్, రాజు,సాయిలు, రాజు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.





# చదువు పట్ల నిర్లక్ష్యం చేయవద్దు బాలల సంరక్షణ అధికారి శ్రావణ్

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 09 ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో**

వాంకిడి మండలం లోని బంబారా ఆశ్రమ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సంయుక్త ఆద్వర్యంలో "బాల్ వివాహ్ ముక్త్ భారత్"పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారి శ్రావణ్ మాట్లాడుతూ. సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు.వాటి వల్ల జరిగే దుష్ప్రభావాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేవలం చదువు కోవడం వల్లనే జ్ఞాన సముపార్జన చేసుకోగలమని, చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 లేదా 1100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న ,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ పితాంబర్, సుకన్య, శకుంతల తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో 02.06.2015 నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు గారు , ఎమ్మెల్యేగా చింత ప్రభాకర్ గారు, అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా గారు,అప్పటి అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్ గారు, అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు అందరు కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు ... నేడు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపురేకల్ని మార్చి ఆవిష్కరించడం దురదృష్టకరమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రకటనలో పేర్కొన్నారు... ఈ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని విమర్శించారు...ఇది కాంగ్రెస్ వారి కుసంస్కారానికి నిదర్శనం అని ప్రకటనలో పేర్కొన్నారు...2001లో కేసీఆర్ ఉద్యమ ప్రారంభం తర్వాత తెలుగు తల్లి సెంటిమెంట్, ఆంధ్ర పాలకులు ప్రస్తావించేవారు. ఎవరి తల్లి -తెలుగు తల్లి..? అంటూ కేసీఆర్ అడిగేవారు...సమయంలో బిఎస్ రాములు గారు తెలంగాణ తల్లికి రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు...కెసిఆర్ ఒక్కరే ఏకపక్షంగా తెలంగాణ తొలి విగ్రహాన్ని రూపొందించలేదు... మేధావులు అభిప్రాయాలు తీసుకున్నారు... సుసంపన్న తెలంగాణకు చిహ్నంగా ఉండాలన్నారు... తెలంగాణ తల్లి ఒకే సైజులో ఉండాలని ఒకే రూపంలో ఉండాలని కెసిఆర్ గారు నిర్ణయించారు ఇలా తయారుచేసిన తొలి విగ్రహం 17. 11. 2007 తెలంగాణ భవన్ లో కెసిఆర్ ఆవిష్కరించారు... కెసిఆర్ ఆదేశాలతో అన్ని నియోజకవర్గంలో ఏర్పాటు... తెలంగాణ అస్తిత్వ ప్రతీకగా ఈ తెలంగాణ తల్లి భావన మలిదశ ఉద్యమ వ్యాప్తిలో ఎంతో దోహదపడింది... మీరు చాటుగా ఒక విగ్రహాన్ని తయారుచేసి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు ప్రజలు మిమ్మల్ని నమ్మరు...అప్పటి ఫోటోలను గుర్తు చేస్తూ ఫోటో లను విడుదల చేశారు...





తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# వివాహ రిజిస్ట్రేషన్ తప్పనిసరి సబ్ రిజిస్టర్ సదాశివపేట

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

నూతన జంటకు వివాహ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న సబ్- రిజిస్ట్రార్ వహీద్ ఖాన్.. కొత్తగా పెళ్లి చేసుకున్న వారు వారి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సదాశివపేట సబ్- రిజిస్ట్రార్ వహీద్ ఖాన్ అన్నారు. నూతనంగా పెళ్లి చేసుకున్న అర్చన .శివకుమార్ లకు వివాహ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తూ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నూతన జంటకు వారు శుభాకాంక్షలు తెలిపారు.



# గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మార్గంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

## ప్రజావాణిలో సోమిడి వేణు ప్రసాద్ వినతి..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9**

కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైనర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు దాదాపు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో అనేక పాఠశాలలు ఉన్నాయని , రహదారి మీదుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.ప్రధానంగా ఇక్కడి రహదారిలో పాఠశాలలున్న ప్రాంతంలోని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.



# మానకొండూర్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9 )**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర చారి అధ్యక్షతన,ఆ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పండ్లు పంచారు. టపాసులు పేల్చి, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.,60 ఏళ్ల తెలంగాణ కలను సహకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన సోనియా గాంధీ అని కొనియాడారు.,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు పెబ్బేరు**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో నిర్వహించారు వనపర్తి ఎమ్మెల్యే తూడుమేగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గౌని ప్రబోధిని,మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి,రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి, బుర్రమోని రాములు యాదవ్,సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు రాజేష్, పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్,వీరస్వామి,డైరెక్టర్లు రాములు,మోతే రాములు, మహేష్ రెడ్డి,వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో పథకాలు అమలు కావడం లేదు...

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్ వచ్చి గోవిందా ... కాంగ్రెస్ వచ్చి గోవిందా అంటూ నినాదాలు చేశారు... తెలంగాణ భవన్ ముందు నిరసనలో పాల్గొన్న సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు...ఆదాని రేవంత్ భాయి భాయి.. అంటూ నినాదాలు.. తెలంగాణ తల్లి ముద్దురా ... కాంగ్రెస్ తల్లి వద్దురా అంటు నినాదాలు ...రేవంత్ అదాని భాయి భాయి ... అనే కరపత్రంతో నిరసన వ్యక్తం చేశారు...ఆదాని విషయంలో గల్లీ కాంగ్రెస్ ఒకలా ఢిల్లీ కాంగ్రెస్ ఒకల వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఆరోపించారు...కాంగ్రెస్ పాలన వంద రోజుల్లోనే ప్రజలకు అర్థమైందని... అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతృప్తిగా ఉన్నారన్నారు...అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని హామీలు అమలయ్యేంతవరకు వేటాడుతామన్నారు...



# హుజురాబాద్ లో సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9**

60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత, తెలంగాణ తల్లి శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ లో పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి,పిఎసిఎస్ చెర్మెన్ కౌర్ సుగుణాకర్ రెడ్డి, వడ్లూరి విజయ్ కుమార్,కొల్లూరి కిరణ్, సొల్లు బాబు,మేకల తిరుపతి కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు,తుమ్మనపల్లి కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, ఖాజీపేట శ్రీనివాస్, ఆలేటి సుశీల లంకదాసరి,లావణ్య, యేముల పుష్పలత, సందమల్ల బాబు, దుబాసి బాబు, మిడిదొడ్డి శ్రీనివాస్, ఏర్ర రవీందర్, ఏర్ర రమేశ్ ఉప్పు శ్రీనివాస్, పటేల్ ఖలీద్,హుస్సేన్ సమ్మెట సంపత్, సాంబయ్య, కిరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బండ నవీన్,మేకల రాజు, కుమార్ కడారి తిరుమల, రాం శంకర్ గౌడ్, మంద సాయి, గంటా కిరణ్ రెడ్డి, యండి అఫ్సర్, యండి చాంద్,ఆపాషా,యండి ఇమ్రాన్, టేకుల శ్రావణ్, మల్లీశ్వరి పుల్ల రాధ, రిబ్కా,రేణుకా, సునిత,యండి సాదిక్,సందీప్ కుమార్,రాజ్ కుమార్,చందు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

## జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం భేటీ బచావో భేటీ పడవో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ, బాలల హక్కుల చట్టాలను అమలు చేయడం అత్యంత ప్రాముఖ్యమని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై సమాజాన్ని ఇంకా చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాల బాలికల సమాన హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా బాలల భవిష్యత్తును కాపాడవలసిన అవసరం ఉందన్నారు .సమాజంలో వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లను విస్తృత గా ప్రచారం కల్పించాలని అన్నారు . ప్రజలు సమస్యలకు ఎదురైనప్పుడు, అందుకు సంబంధిత సహాయం అందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీమతి ఆర్. స్వప్న, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సూర్యకాంత్, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అన్నపురెడ్డిపల్లి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు....

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 9 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నేడు జాతీయ కాంగ్రెస్ పార్టీ రథసారథి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వనమా గాంధీ మాట్లాడుతు సుదీర్ఘకాలం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియా సేవలందించారని.. సోనియావల్లే ప్రత్యేక తెలంగాణ కల సాకారమైందన్నారు. ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా సోనియా తృణప్రాయంగా వదిలిపెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో సమాచార హక్కు చట్టం తీసుకొచ్చిన గొప్ప నాయకురాలని,.కోట్లాది ప్రజల తెలంగాణా స్వరాష్ట్ర కలని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి రాంబాబు, యాదల వెంకన్న, బానోత్ భీముడు, చల్లా పుల్లయ్య, పెంకే పెద్దబ్బాయ్, రూంజా బుచ్చమ్మ, ఇనుగంటి ప్రసాద్, మరియు సంక శ్రీను, వనమా పూర్ణ, వనమా శ్రీను, %ంఎ% లాలమధు, వడ్డేపల్లి రాము, చేపూరి భాస్కర్, పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ..




# సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ఇవ్వాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహిస్తాం

## రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంగ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 09**

మెదక్ జిల్లా అధ్యక్షుల అధ్యక్షతన టెక్మల్ మండల కేంద్రము పత్రిక విలేకరుల సమావేశంలో రమేష్ చౌహన్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15 నాడు సేవలాల్ మహారాజ్ జయంతిని సేలువుదినం ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించ మైనది బంజారాల యొక్క ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ సేవలాల్ మహారాజ్ జన్మించి 285 సంవత్సరాలు పూర్తి చేసుకుని 286 సంవత్సరాల్లో అడుగు అడుగుతున్న సందర్భంగా అదేవిధంగా స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు బంజారాల యొక్క ఓటుతో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా కూడా బంజారాల యొక్క ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సేలువదినం ప్రకటించలేదు గనుక ఇప్పుడైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 15 కోట్ల మంది బంజారాల యొక్క ఆరాధ్య దైవాన్ని ఫిబ్రవరి 15న సెలువుదినం ప్రకటించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్ రవీందర్ నాయక్ మోహన్ నాయక్ లక్ష్మణ్ చౌహాన్ రెడ్యా నాయక్ మోహన్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలనుఅదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆశీర్వదించి - అవకాశమిస్తే

# చట్ట సభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తా.

**మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి**

**బాన్సువాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9**

ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... సోమవారం బాన్సు వాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి ప్రచారం నిర్వహించారు...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని..విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు..రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు .. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి..తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు...రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు..దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు..పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు..కరీంనగర్ జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో, ఫంక్షన్ హాల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను



నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, మెదక్,ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని.. పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని.. వారి అభ్యర్తన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు.

## శంకర్ పల్లి లో సీఎం కప్ ప్రారంభం

**మున్సిపల్ చైర్ పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**

**డిసెంబర్ 9 తెలుగు వెలుగు**

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు రేపు శంకరపల్లి మున్సిపల్ పరిధిలో సీఎం కప్ 2024 క్రీడ పోటీలు ప్రారంభం అవుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తెలిపారు శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం 11 గంటలకు ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో క్రీడ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ప్రారంభిస్తారని తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు రావలసిందిగా కోరడం జరిగింది



మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

## టీ యూ డబ్ల్యూ జే ( ఐ జే యు )కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా టీవీ 9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9)**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే ఎన్నికలలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోసం కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల బాధ్యులు తనపై గౌరవం ఉంచి , ఏకగ్రీవం కోసం అందించిన సహాయ సహకారాల కు,అండగా నిలిచిన తోటి జర్నలిస్టులందరికీ సంపత్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సంపత్ ను పలువురు జర్నలిస్టులతో పాటు, మిత్రులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా తన సారథ్యంలో జర్నలిస్టు సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంపత్ తెలిపారు.



## జీవశాస్త్రంలో విద్యార్థుల ప్రతిభ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 9:**

రాయికల్ లో సోమవారం రోజు మండల స్థాయి జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి పారిపెల్లి సుప్రజ ఇంగ్లీష్ మీడియం విభాగం ప్రథమ బహుమతి సాధించింది. ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్టిని సుగంధిక ద్వితీయ బహుమతి సాధించింది. తెలుగు విభాగం లో తాట్లవాయి ఉన్నత పాఠశాల విద్యార్థి లక్ష్మి, అల్లీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్ష వర్ధిని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,కలవకోట కార్తిక్, నరేష్,లక్ష్మీకాంతం,రాజేష్,మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## శంకర్పల్లి మున్సిపల్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కు భారీ గా తరలి వెళ్లిన మహిళలు

**తెలుగు వెలుగు డిసెంబర్ 9 శంకర్పల్లి మున్సిపల్**

సోమవారం నాడు ఆడపడుచులు హైదరాబాద్ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పరంబాని చూడడానికి గ్రామాల్లోని మహిళలు ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి కావడం మహిళలకు అందిన అభివృద్ధి పథకాలు సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూడడానికి హైదరాబాదుకు తరలి వెళ్లడం జరిగింది






## సోనియమ్మ78వ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు పెబ్బేరు**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం పెబ్బేరులో నిర్వహించారు పెబ్బేర్ టౌన్ ప్రెసిడెంట్ కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెబ్బేర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మన్యం, నరేందర్,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు ముస్తాక్, విజయసింహారెడ్డి,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,విజయ్ గౌడ్, విజయవర్ధన్ గౌడ్, వెంకటరత్నం నాయుడు, ఈశ్వర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్,దేవన్న గౌడ్, గంధం అంజి,భాను,నరేష్, గోవింద్,రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.






## రాయికల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 9:**

జగిత్యాల డి.ఎస్.పి. రఘు చందర్ రాయికల్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ,నేరాల నమోదు మరియు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని,పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, రాయికల్ ఎస్సై సుదీర్ రావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## 60 ఏళ్ల ఆకాంక్షను సాకారం చేసిన సోనియాగాంధీ

**...కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్.**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 9:**

కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిన, ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని,సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. 2009 డిసెంబర్ 9న అప్పటి యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, హోంమంత్రి పి. చిదంబరం నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఎలా ప్రారంభమైందో ఆయన గుర్తు చేశారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల దశాబ్దాల కోరికను, ఆకాంక్షను సాకారం చేసి,తెలంగాణ ప్రజలకు ఒక తల్లిగా, మనది తెలంగాణ రాష్ట్రమని ప్రకటించడం తెలంగాణలోని ప్రతి వ్యక్తి గర్వపడేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్,యూత్ మండల, మహిళ అధ్యక్షులు ఏలేటి జలంధర్,ప్రవళిక ,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు బాపురపు నర్సయ్య,దివాకర్ రెడ్డి,షకీర్,శ్రీకాంత్,బత్తిని భూమయ్య,కడకుంట్ల నరేష్,ఇంతియాజ్, శంశీర్,తలారి రాజేష్,

చింతలపల్లి గంగారెడ్డి,గోపాల్,మంద రమేష్,ఏలేటి రాజేందర్,హరీష్ రావు,కాటిపెల్లి రాంరెడ్డి,రాజశేఖర్,కిరణ్,గుండేటి ఆనందం, మసూద్, అశోక్, నాగరాజు, జలపతి, సంతోష్, హరీష్,రాజీవ్,శివ,రాజేష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## నిజమైన స్నేహితులు వారి స్నేహితులను మత్తుపదార్థాలకు బానిస కానివ్వరు

**సిద్దిపేటలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది**

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 9**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (%ఖూఖీ×%) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిధులుగా టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకయ్య గారు, సీనియర్ అడ్వకేట్ భూపతి గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ గారు, యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి గారు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గొప్ప గొప్ప వారిగా కావడానికి మనం ఎంచుకునే దారే ఉపయోగపడుతుంది. కాబట్టి ఈ దశలోనే మీరు అనారోగ్యానికి గురికాకుండా సమాజంలో ఒక గొప్ప వ్యక్తిగా కావడానికి కృషి చేయండి. మత్తు పదార్థాల అలవాట్లు ఉన్న మీ స్నేహితులను వాటికి దూరం చేయడానికి స్నేహితులుగా మీరు నిర్వహించే పాత్ర చాలా ముఖ్యమైనది. మీరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ మిత్రులను కూడా వాటి నుంచి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోండి. విద్యార్థి దశలో చదువుకు దగ్గరగా, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. మీరు చదువుకొని బాగుపడితేనే మీరు, మీ కుటుంబం, ఈ సమాజం బాగుపడుతుంది. నిజమైన స్నేహితులు ఎల్లప్పుడూ వారి మిత్రులను కూడా మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూసుకుంటారు. సినిమాల ప్రభావం, సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల మీద పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. చదవకుండా తప్పుడు మార్గాలలో పయనిస్తున్న విద్యార్థులను దండించడం కూడా వారిని క్రమశిక్షణలో పెట్టడంలో భాగమే అని అందరూ గుర్తుంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు యుఎస్ఎఫ్ఐ నాయకులు ప్రకాష్, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# టిఎడిఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన విజయవంతమైన

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం నలగండ్ల కు చెందిన టి ఏ డి ఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం పలుగు పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఆటో యూనియన్ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ నాయకుల ఆహ్వానం మేరకు ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు తో పాటు శేర్లింగంపల్లి ఆటో యూనియన్ ఇన్చార్జ్ తెలంగాణ ఉద్యమకారులు కంది దేవరాజ్ బాబు మోహన్ మల్లేష్ ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వాలా హరీష్ రావు మాట్లాడుతూ సమాజంలో వినియోగదారులకు అహర్నిశలు నిస్వార్థంగా పనిచేస్తున్న ఆటో కార్మికుల సేవలను కొనియాడారు బిఆర్ఎస్ ప్రభుత్వ లో ఆటో కార్మికుల విషయంలో తీసుకున్న మంచి కార్యక్రమాల పట్ల ఆటో యూనియన్ నాయకులు కార్మికులు హర్షం వ్యక్తం చేశారని కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆటో కార్మికుల విషయంలో ప్రభుత్వం ఏ విధమైనటువంటి సంక్షేమ పథకాలు కానీ కార్యక్రమాలు కానీ తీసుకోవటం లేదని ఈ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నల్లగండ్ల కు చెందిన టిఎడి ఎస్ ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రమేష్ మల్లేష్ సురేష్ ప్రవీణ్ నరసింహ అశోక్ విశ్వనాథం జె అశోక్ అంజి ఆటో యూనియన్ నాయకులు సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు



# శంకరపట్నంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి కాంగ్రెస్ అధినేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యం కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంచిపెట్టారు తధానంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 40 మంది నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాగోని బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ..60 సంరాల తెలంగాణ ఆకాంక్ష ను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు పక్క ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ మునుగుతుంది అని తెలిసిన పదవులు ముఖ్యం కాదని ప్రజల ఆకాంక్ష ముఖ్యమని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు అని తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయ వల్లనే సాధ్యం అయిందని అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు...విద్యార్థుల ఆత్మ బలిదానాలు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంటు లో పెప్పర్ స్ప్రే దాడిని చూసి చలించిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు,తర్వాత 10సంరాలు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు ఇప్పుడు రేవంత్ రెడ్డి, ప్రజా ప్రభుత్వం లో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ సౌకర్యం10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్అర్హులైన రైతులకు 2 లక్షల రుణమాఫీ,ఉచిత విద్యుత్ సిఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మీ పథకం అమలు మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,మండలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 9 మంచిర్యాల జిల్లా**

ఐబీ తాండూర్ లో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారుయూత్ కాంగ్రెస్ తాండూర్ మండల్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించిన సోనియా గాంధీ ని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరిచిపోరు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన శివకృష్ణ నాయకులు మాసడి తిరుపతి డా శంకర్ డా సత్యం ముస్కా సాగర్ నల్లుల మహేష్ ముదం రఘు సింగరావ్ రఘు శ్రీధర్ మైనార్టీ నాయకులు ఎండి గౌస్ కోరాళ్ల శంకర్ పెద్ద బోయిన రాజేశం రవి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఇన్స్పైర్ అవార్డులలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 9**

:ఇన్స్పైర్ మానక్ 2023-24 అవార్డుల జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం ఆరు,ఏడవ తేదీలలో జగిత్యాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భేతి రశ్మిత ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల దారి సదాశివ్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం బేతి రశ్మితను,గైడ్ టీచర్ ముక్కెర శేఖర్,గాజెంగి రాజేశం లను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామల వేణు, ఎంపీటీసీ కొమ్ముల ఆది రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తాలుక లావణ్య,ప్రముఖ సామాజిక వేత్త మాజి ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, విడిసి చైర్మన్ గంగాయాదవ్,మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,కంటె విష్ణు లు విద్యార్థినిని, గైడ్ టీచర్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ మాట్లాడుతూ...విద్యార్థులు ఈ విషయాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని,ముందు ముందు మరిన్ని విజయాలను సాధించాలని,భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజంగి రాజేశం,టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,హనుమంతరావు,జియావుద్దీన్, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత శ్రీలత నీరజ ముజాహిద్ నాగలక్ష్మి , లింగయ్య,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వనపర్తి నియోజకవర్గం అన్ని గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడు మేఘారెడ్డి అన్నారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలోని2.8 వ్య యంతో %చీం%-44జాతీయ రహదారి నుండి రామాపురం గ్రామం వరకు రోడ్డు మంజూరు దశలో ఉందని, రామన్నపేట గ్రామంకు నూతన గ్రామపంచాయతీకి 20లక్షల నిధులు శ్రీరంగపురం మండలంలో వెంకటాపురం అంగన్వాడి భవన 16లక్షల నిధుల భవనాలకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు,శ్రీరంగాపూర్, పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే స్వగృహంలో సోనియా గాంధీ గారి జయంతి వేడుకలు

**పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 09**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి స్వగృహంలో ఈరోజు ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, నారాయణఖేడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాహేర్,మాజిద్,హన్మ%శీ%డ్లు,రాజేష్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం కౌన్సిలర్లు, పండరి రెడ్డి,ముంతాజ్ సెట్,నాగేష్, పండరినాథ్ పాటిల్, మాణిక్యం, మాజీ ఎంపీటీసీ లు, సర్దార్ మాజీ జెడ్పీటీసీ,శంకర్ ముదిరాజ్,కిషన్ నాయక్,మారుతి రావు, సంగ్రామ్ నాయక్,శంకర్ నాయక్,గౌస్ చిస్తి,పవన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,పండరి, సుబర్ సెట్,ఖాన్ సాబ్,పెరుమాళ్ గౌడ్,రాజు నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 9 సిర్పూర్ నియోజవర్గం**

బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం బెజ్జూర్ బ్లాక్ ఏ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటానికి ఆవిష్కరించినారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు దేశానికి ప్రత్యేక రాష్ట్రానికి ప్రత్యేక పండగ రోజు అని అన్నారు సోనియాగాంధీ జన్మదినం రోజున రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి దినోత్సవం గా నిర్వహించడం సంతోషమైన విషయమని తెలిపినారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 13 హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజా మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందని తెలిపారు ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొడప విశ్వేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్, దూగుంట శైలజ చారి, గుమ్ముల శ్రీనివాస్, ఔత్కార్ లక్ష్మణ్, కొట్రంగి శంకర్, వసాకే విజయ్, కుమ్మరి పోశం, గాండ్ల పోశం మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజావాణిలో రమాదేవితో పాటు పలువురు ఫిర్యాదు..

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 9)**

కరీంనగర్ నగరంలో 40 డివిజన్లో నిబంధనలకు వ్యతిరేకంగా గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన పేలుళ్లు జరిగి సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఫిర్యాదారులను, సాక్షులను, ఆర్టిఐ దరఖాస్తుదారులను బెదిరించడం,రమాదేవి ఇంటిపై అనేకసార్లు ఒంటెల సుమ,ఒంటెల సత్యనారాయణ రెడ్డి, వారి అనుచరులు పోలీసులు మహిళలు అనేక విధాలుగా బెదిరిస్తూ వేధిస్తూ అరాచకాలు చేస్తూ వారి ఇంటి పై ఆక్రమణలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తూ కూల్చుతూ పదే పదే అదే పనిగా,పోలీసులు పిలిచి వేధించడం రాజి కుదుర్చుకోవాలని బెదిరించడం, అంతేకాకుండా ఇంటి హద్దులను చేరిపివేస్తూ 9 ఆగస్ట్ న ఇంటి ఆవరణంలో ప్రవేశించి దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేయగా గాయాలతో బయటపడి ఫిర్యాదు చేసిన నేటికీ వారిపై చర్యలు తీసుకోలేదు,నివేదికలు ఇవ్వలేదు, శ్వేత పత్రం విడుదల చేయాలని పేలుల్లకు అక్రమాలకు పాల్పడ్డ వాళ్ళ అందరిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని,ఫిర్యాదారులకు, సాక్షులకు, ఆర్టిఐ దరఖాస్తుదారులకు రక్షణ కల్పించాలని ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు..



# రాజీమార్గమే రాజామార్గం తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 9 మంచిర్యాల జిల్లా**

రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది. ఈ నెల 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు గమనించి సద్వినియోగం చేసుకోగలరని పోలీసు శాఖ ద్వారా ముందస్తు సమాచారాన్ని ప్రకటనలో తెలియజేశారు.



# విధుల పట్ల నిర్లక్ష్య వైఖరిలో ఉపాధ్యాయులు.

## విద్యాధికారుల పర్యవేక్షణ కరువైన వైనం..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 09**

రాష్ట్ర ప్రభుత్వం వైపు కోట్లు ఖర్చుపెట్టి విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే మరోవైపు అందుకు భిన్నంగా విద్యాబోధన నేర్పి ఉపాధ్యాయులే సమయపాలన పాటించక తమ విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. సంబంధిత మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చిన సమయానికి పాఠశాలకు వెళ్తాం విద్యార్థుల చదువుతో మాకేంటి విద్యార్థుల భవిష్యత్తు మాకేంటి అన్న చందంగా ఉపాధ్యాయుల తీరు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని దాదాయిపల్లి,మల్కాపూర్,షాబాద్ తండా, హసన్ మహమ్మద్ పల్లి తండా, హసన్ మహ్మద్ పల్లి ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా ఒకరు సెలవు లో ఉన్నారు. ఇద్దరు వీధిలో ఉన్నప్పటికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాత్రమే సమయానికి తమ విధులకు హాజరై విద్యార్థులకు విద్య బోధన అందిస్తున్నారు. మరో ఉపాధ్యాయుడు తమకేమీ పట్టినట్లుగా పాలన పాటించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో నాకేంటి అన్న ధోరణిలో సమయం పది అవుతున్న పాఠశాలకు ఉపాధ్యాయుడు రాని వైనం. ఇలా మండలంలో పలు పాఠశాలలో సమయపాలన తమ విధులకు హాజరై నిర్లక్ష్యం చూపుతున్న ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో



ప్రభుత్వం చూస్తుంటే మరోవైపు ఉపాధ్యాయులు అంకిత భావంతో తమ విధులను సక్రమంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలను సైతం లెక్కచేయని ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్య వైఖరి వివరిస్తూ తమ విధులకు హాజరవుతు. విద్యార్థుల పట్ల విద్యార్థుల చదువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి వారి భవిష్యత్తు గురించి ప్రత్యేక శ్రద్ధ ఉపాధ్యాయులు చూపడం లేదని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

## 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది. .




# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**తెలుగు వెలుగు పెబ్బేరు**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలో సుభాష్ చౌరస్తాలో తెలంగాణ తల్లికి పెబ్బేర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,వైస్ చైర్మన్ కర్రేస్వామి,కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకుని నిలబడ్డ నాయకుడు తెలంగాణలో లేడని వారన్నారు.తెలంగాణకు మణిహారంగా ఏర్పాటు చేసుకున్న తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్న చరిత్ర బి ఆర్ఎస్ పార్టీది. కెసిఆర్ ది. ఢిల్లీ నాయకుల వద్ద పేరు కొట్టేయడమే లక్ష్యంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఇంత నీచ రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుమతిఎల్లయ్య,పార్వతి, ఎల్లారెడ్డి,గోపి బాబు, సింగల్ విండో చైర్మెన్ జగన్నాధం నాయుడు, %దీ=హ% ముఖ్య నాయకులు పృధ్వి రాజ్, గౌడానాయక్, విశ్వరూపం, వెంకటయ్య, రాజశేఖర్, శంకరనాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, సాయిరెడ్డి, బస్వరాజ్, సత్తి, నరేష్, రఘు, సాయి, రాజేష్, తదితరులు పాల్గొన్నారులి





# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.



# పేటలో 9వ రోజు అయిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

## మహిళా గ్రూపులకు మరియు వీధి విక్రయకదారులకు సంబంధించిన చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట డిసెంబర్ 09**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు 01 -12 -2024 నుండి 09 ౹12- 2024 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టుటకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అందులో భాగంగా చివరి రోజు అయిన సోమవారము రోజున సదాశివపేట పట్టణ పురపాలకు సంఘం నందు సదాశివపేట పట్టణ చైర్ పర్సన్ శ్రీమతి అపర్ణ పాటిల్ చేతుల మీదుగా పట్టణంలోని (4)%హాం+% గ్రూపులకు70 లక్షల చెక్కు పంపిణీ మరియు సదాశివపేట పట్టణంలోని వీధి విక్రయదారులకు5 లక్షల చెక్కు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా%హాం+% గ్రూపు సభ్యులకు తినుబండారాలు స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది %ంవఋుతీ ఖఅం ంవజ్అష్ఖఅని ఎశ్రీఋఖఅవతీం% వీరికి పురపాలక సంఘము నుండి(3)కి పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్%ఱూ% కిట్ లను ఇవ్వడం జరిగింది అలాగే పారిశుద్ధ విభాగంలో పనిచేయుచున్న జవాన్లకు సన్మాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ చైర్పర్సన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పార్టీలు గారు మరియు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఉమా గారు మరియు తీపి ఓ భాస్కర్ గారు మేనేజర్ సింగ్ గారు ఏ ఈ రాజేష్ కుమార్ గారు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొనడం జరిగింది





## స్వలాభం కోసం తెలంగాణ తల్లి

# రూపురేఖల్ని మార్చడం బాధాకరం

### రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు

### ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.



# హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం

### డీలక్స్ బస్సును ఢీకొట్టిన లారీ

### ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

**చౌటుప్పల్,డిసెంబర్9తెలుగు వెలుగు:**




హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. నల్గొండ నుంచి హైదరాబాద్ వెళుతున్న డీలక్స్ బస్సు.. ముందు వెళుతున్న ఓ లారీని ఢీకొట్టింది. దీంతో ప్రమాదం చోటు చేసుకుంది. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు డ్రైవర్ మృతదేహం క్యాబిన్‌లో ఇరుక్కుపోయింది. దీంతో క్రేన్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొందరిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిచింది.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

### అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!

### బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

### పోలీసులను నిలదీసిన కేటీఆర్

### కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లీకి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.



# బేగంపేట డివిజన్లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు బేగంపేట రమేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేగంపేట్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసిన అనంతరం మహిళలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కూకట్పల్లి లో ఘనంగా సోనియా గాంధీ వేడుకలు...

**ముఖ్య అతిథులుగా హాజరైన మైనంపల్లి, కాల్వ సుజాత,హరి వర్ధన్ రెడ్డిలు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ మూసాపేట బోయిన్పల్లి డివిజన్ల లో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్వ సుజాత, మైనంపల్లి హన్మంతరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. మూసాపేట్ లో నాయకులు సునీల్ యాదవ్ మరియు తూము వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పెన్నులను రమేష్ చేతుల మీదుగా పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన వ్యక్తిగా సోనియా గాంధీ ప్రజల నిరాజనాలు అందుకుంటున్నారన్నారు. తెలంగాణ చరిత్రలో సోనియా గారికి ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరిసతీష్ రెడ్డి, యాదగిరి, డివిజన్ నాయకులు మరియు మహిళ నాయకురాలు బ్లాక్ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాల వనిత, తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన నేత సోనియమ్మ....

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి, తెలంగాణ దేవత సోనియా గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో, బాలాజీ నగర్ జనతా నగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో, ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు, ప్రజాపాలన విజత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను బండి రమేష్, సత్యం శ్రీరంగం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించి, నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన శ్రీమతి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని సోనియా గాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. పార్టీకి నష్టం జరిగినా 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి, తెలంగాణ దేవత సోనియా గాంధీ అని, త్యాగానికి మారు పేరు ప్రేమ కోసం అన్ని వదిలి పెట్టుకున్న మహిళ, ఆమె యొక్క త్యాగం, ఆమె యొక్క సేవలు మరిచిపోలేమని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ యాదవ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంజయ్య నగర్ రోడ్డు అభివృద్ధి విషయమై జోనల్ కమిషనర్ను కలిసిన బస్తీవాసులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్లో గల అంజయ్య నగర్ లో ప్రధాన రోడ్డును అభివృద్ధి పరచాలని కోరుతూ సోమవారం అంజయ్య నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కూకట్పల్లి జోనల్ కమిషనర్ను కలిసి వినతి పత్రం అందజేశారు. జగద్గిరిగుట్ట డివిజన్లో ప్రధాన బస్తీ అయిన అంజయ్య నగర్ లో గల రోడ్డు అధ్వాన స్థితిలో కుందని, రాకపోకలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని రోడ్డును అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అంజయ్య నగర్ రోడ్డు అభివృద్ధి విషయంలో చర్చించి నిధులు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు గుట్ట శంకర్ గుప్తా, మీసాల వెంకటరెడ్డి, బిక్షపతి, పరశురాం, అరుణ్, రఘు, జయకృష్ణ, రమేష్, వెంకటస్వామి, బాలరాజు తదితరులు జోనల్ కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.



# మూసాపేటలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏ ఐ సి సి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో సోమవారం ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్నుపాషా ఆధ్వర్యంలో మూసాపేట ఆంజనేయ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, భాస్కర్, సచిన్, స్వరూప, మొసిన్, నయీమ్, నవాజ్, టింకు, కాజా, మహేష్, పాషా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్విన్ కాలనీలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో సోమవారం ఘనంగా జరిగాయి. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడ్ల శ్రీనివాస్, కె.నరసింహులు, ధనుంజయ్, నరసింహులు, రాజ్యలక్ష్మి, సౌందర్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ వేడుకలలో భాగంగా సచివాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అవిష్కరిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సుమారు ఎనిమిది వందల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో కలిసి కలిసి బయలుదేరి వెళ్లారు.




# తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ జనతా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు పుస్తకాలు,పండ్లు,కేక్ పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం, గూడెపు నాగరాజు, గోపిశెట్టి రాఘవేంద్ర, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, తుమ్ వేణు, కృష్ణ రాజ్ పుత్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ, యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు జాంగిర్, శంకర్, రాహుల్ సింగ్ ,సుశీల్ యాదవ్, రవి, యశ్వంత్, ఇషు, లక్కీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ తల్లి విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి మాధవరం రోజా దేవి ఆధ్వర్యంలో భారీగా తరలిన బి.ఆర్.ఎస్ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి చేతుల మీదుగా జరిగే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌరవ కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లికి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు నాయకులు కార్యకర్తలతో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చరిత్ర గతిని మార్చింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన దీక్ష అది తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిన సఫలదీక్ష ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజు,ఆత్మ విశ్వాసం ఆకాశాన్నంటిన రోజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ నవంబర్ 29న మహానాయకుడు కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ దేశాన్ని కుదిపేసిందని పదకొండు రోజుల దీక్ష ప్రచండ శక్తిలా మారి ఢిల్లీ పీఠాన్ని గడగడ వణికించిందనీ కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసింది అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు పునాది వేసిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా జరుపుకుందాం కేసీఆర్ మహోన్నత దీక్షా బలాన్ని అమరుల త్యాగ ఫలాన్ని సగర్వంగా స్మరించుకుందాం అని రోజా దేవి అన్నారు.



# తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నిజమైన సంబురాలు ఇప్పుడు జరుగుతున్నాయి.

**కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నిజమైన సంబురాలు ఇప్పుడు జరుగుతున్నాయని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. సోమవారం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలని ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆర్థికంగా ఎంతో చేయూతను ఇస్తుందన్నారు. ఉచిత కరెంటు ద్వారా నేడు అనేక మంది పేదలు ఆర్థిక భారం పడకుండా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రయోజనం వంటింటి మహిళలకు ఒక వరం లాంటిదని అన్నారు. ఇవన్నీ సంక్షేమ పథకాలు ఏనాడు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో లేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం రాజుకాలనీ ప్రధాన రోడ్డులోని పీజేఆర్ విగ్రహం వద్ద కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డితో కలిసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, హేమంత్, జెల్ల శివ,గజానంద్ శేఖర్, రామ్మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే

**తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్,డిసెంబర్9

తెలుగు వెలుగు:

సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్ప.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం'



అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

# రాజన్న కోడెలను కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు

**నిబంధనలకు విరుద్ధంగా అప్పగించినట్టు పలు ఆధారాలు**

హైదరాబాద్,డిసెంబర్9 (తెలుగు వెలుగు):

వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి. గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది. గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు



బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో.. హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ.. ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు. ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న సీఎం రేవంత్

**సీఎం ప్రసంగంలో తెలంగాణ వీరుల ప్రస్తావడం లేకపోవడం బాధాకరం :**

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:



ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్రలో డిసెంబర్ తొమ్మిదో తారీఖు నిలిచిపోతుందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం, సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్నది. మీరు ఈరోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్‌ను తప్పుల్లేకుండా చదివిందని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.సూటిగా చెప్పండి.. నవంబర్ 29న కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధం కాకపోతే డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండెనా? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు సోమవారం సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! ఏ ముఖం పెట్టుకోని రావాలె తెలంగాణ ప్రజలు? మీకు అదానీ-అమ్దానీలే ముఖ్యం. తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

# సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర

**కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణకు అనుకూలంగా ప్రకటన**

**మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా?**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:

తాము అదానీ-రేవంత్ రెడ్డి ఉన్న టీ-షర్ట్ వేసుకెళితే తప్పేమిటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగకుండా పాలకపక్షం కుట్ర పన్నిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలను సభకు రాకుండా చేయాలని కుట్ర చేసిందన్నారు. అందుకే తమను అసెంబ్లీ బయటే అడ్డగించారన్నారు. ఇదివరకు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. మేం ఏ దుస్తులు వేసుకోవాలో స్పీకర్ చెబుతారా? అని నిలదీశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిత్యం అదానీ మీదే మాట్లాడుతున్నారని... ఇక్కడేమో రేవంత్-అదానీ గురించి మాట్లాడవద్దని అంటారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ కూడా అదానీ-మోదీ ఉన్న టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్లారని గుర్తు చేశారు. మరి తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. తాము రాహుల్ గాంధీనే అనుసరించామని తెలిపారు. అసెంబ్లీని రేవంత్ రెడ్డి నడుపుతున్నారా? స్పీకర్, చైర్మన్ నడుపుతున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష వల్లనే డిసెంబర్ 9న తెలంగాణకు అనుకూలంగా ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయం కోదండరాంకు కూడా తెలుసని వెల్లడించారు. తెలంగాణను అదానీకి దోచిపెట్టే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ, లగచర్లలో పరిశ్రమలు అదానీ కోసమే అన్నారు.



# మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

**రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ**

హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:



బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

# అన్ని విషయాల్లో ప్రభుత్వం విఫలమయింది

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి**

**మహిళా లోకమంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతుంది**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:



ఓవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మరోవైపు, తెలంగాణ తల్లుల వంటి ఆశా వర్కర్లను అరెస్ట్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రూ. 18 వేలు జీతం ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపిందని విమర్శించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దలు చేపట్టిన పనులకు రూ. వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని... చిన్నచిన్న పనులు చేసిన సర్పంచ్ లకు మాత్రం బిల్లులు చెల్లించడం లేదని రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల మంది సర్పంచ్ లు ఆందోళన చేస్తున్నారని, వారి గోడును పట్టించుకునే వారే లేరని అన్నారు. అన్ని విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టారు.గ్రామాల్లో స్ట్రీట్ లైట్లకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. మహిళా లోకమంతా ఏకమై కాంగ్రెస్ ను గద్దె దించుతుందని చెప్పారు.

# వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దు

**వర్మకు మరోసారి ఊరటను కల్పించిన హైకోర్టు**

అమరావతి, డిసెంబర్9 తెలుగు వెలుగు:

ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ హైకోర్టు మరోసారి ఊరటను కల్పించింది. వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను పొడిగించింది. రానున్న శుక్రవారం వరకు గత ఆదేశాలను పొడిగించింది. మరోవైపు వర్మ ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టు రేపు విచారణ జరపనుంది. పోలీసులు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందనే ఆందోళనను వర్మ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఇంకోవైపు వర్మ ఇప్పటి వరకు పోలీసు విచారణకు హాజరుకాలేదు. సోషల్ మీడియాలో మాత్రం వర్మ చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. అల్లు అర్జున్, 'పుష్ప-2' సినిమా గురించి ఆయన ప్రతిరోజు ట్వీట్లు చేస్తున్నారు.




# తెలంగాణలో పౌరసేవలు మరింత సులభతరం

**సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి**

**యాప్ ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ**

హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:

తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హెూటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.



# ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

**హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.



# తెలంగాణ తల్లిపై రాజకీయం తగదు

## ఎందరో పోరాటాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రం

## అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**



తెలంగాణ ఏర్పాటు కోసం ఎందరో కొట్లాడారని, ప్రాణత్యాగాలు చేశారని, ఒక్క కుటుంబమే అంతా చేసిందని చెపపుకోవడం దుర్మార్గమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అసలు చర్చించలేదన్నారు. ఏ పార్టీని కూడా విశ్వాసంలోకి తీసుకోలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై శాసనసభలో ఆయన మాట్లాడారు. భారాస కోరుకున్నట్లు తెలంగాణ తల్లి రూపం ఉండదన్నారు. కవులు, కళాకారులు, మేధావుల సలహాలు, సూచనల మేరకు రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుని ఉంటే బాగుండేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఒక్కొక్కరూ ఒక్కో పాత్ర పోషించారని చెప్పారు. రాజకీయ కోణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని వివాదం చేస్తే చరిత్ర క్షమించదని వ్యాఖ్యానించారు. 'తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలి. ఈ అంశంపై ఏకాభిప్రాయంతో ఉన్నామని చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. తెరాసను భారాసగా మార్చుకోవచ్చు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా రూపకల్పన చేస్తే తప్పు జరిగినట్లా?తెలంగాణ తల్లి విగ్రహం కన్నతల్లిలా ఉండాలనేదే ఉద్దేశం' అని కూనంనేని సాంబశివరావు అన్నారు. సభలో భారాస సభ్యులు ఉంటే బాగుండేదని కూనంనేని అన్నారు.

# బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

## పోలీసులను నిలదీసిన కేటీఆర్

## కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

దీక్షా విజయ్ దివస్ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి బయల్దేరారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.





# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

## ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా

## తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ

## విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

**హైదరాబాద్,డిసెంబర్9 తెలుగు వెలుగు:**



తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ

రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శు భాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన అస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷-లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లెస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని..

రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు.. ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం' అని సీతక్క అన్నారు.

# బియ్యం దోపిడీ ముఠా ఆటకట్టించేందుకు సిట్

## అందరి కళ్లుగప్పి విదేశాలకు బియ్యం తరలింపు

## ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

**అమరావతి, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన "సిట్" పేదల బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుందని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అక్రమ అవినీతి బియ్యం వ్యాపారంతో కాదు, సక్రమమైన ఎగుమతులు - దిగుమతుల వ్యాపారంతో అనే విషయాన్ని గుర్తు పెట్టుకొవాలని అన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే, కాకినాడ పోర్టు నుంచి రెట్టింపు బియ్యం విదేశాలకు వెళ్లిందని లెక్కలు చెబుతున్నాయన్నారు. పేదల బియ్యం దోపిడీ పైన "సిట్" అనగానే కలుగులో ఉన్న అవినీతిపరులు స్టాండ్, అటెన్షన్ అండ్ రన్ అనే పరిస్థితికి వచ్చారని చెప్పారు..ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బియ్యం ఎగుమతి చేస్తున్న నౌకను ఆపడం వెనక ఉన్న స్ఫూర్తి ముఖ్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం దాదాపు రూ.10 వేల కోట్లు కేంద్రానికి, రూ.6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందని అన్నారు. "గడచిన ఐదేళ్లలో మొత్తం రూ.80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు ఖర్చు అయ్యింది. 2019 - 24 మధ్య పేదలకు అందాల్సిన రూ.80 వేల కోట్ల ఉచిత బియ్యంలో సింహ భాగం అవినీతిపరులకు ఆదాయ మార్గంగా మారింది. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దోపిడీతో వారి కడుపు కొట్టి జేబులు నింపుకోవాలని చూస్తున్నారు. అర్హులైన పేదల ఆకలి తీరేవిధంగా బియ్యం పంపిణీలో సంస్కరణలు సూచించాల్సిన అవసరం ఉంది. పేదలకు పట్టెడు అన్నం పెట్టడానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావురూ. 2/- కిలో బియ్యం పథకం ప్రారంభించారు. పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రారంభించారు. దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఇచ్చే బియ్యం అదనం. గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన వాస్తవిక సమాచారంతోనే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. 10 అక్టోబర్ 2024న సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులను ప్రభుత్వ ఉచిత బియ్యం సమీక్ష కోసం సమాచారాన్ని అడగాం. బియ్యం దోపిడీ పైన సమాచార హక్కు చట్టం ద్వారా జూలై 2022లో మొదలైంది. 11 నవంబర్ 2022న లభించిన పూర్తి సమాచారంతో మొదటిసారి స్థానిక, జాతీయ మీడియా



ద్వారా బియ్యం దోపిడీ పైన మేము వివరాలు ఇవ్వడం జరిగింది. పలు సందర్భాల్లో బియ్యం అవినీతి పైన ప్రశ్నిస్తూనే టీడీపీ జాతీయ కార్యాలయంలో 22 ఏప్రిల్ 2024న కూటమి నాయకుల బియ్యం దోపిడీ లెక్కలతో సహా వివరించాం.15 అక్టోబర్ 2024 న సివిల్ సప్లై అధికారులతో చర్చించినప్పుడు చాలా సంస్కరణలు ప్రస్తావనకు వచ్చాయి" అని లంకా దినకర్ తెలిపారు.

# వైసీపీ హయాంలో ఉపాధ్యాయులు, చిన్నారులపై మోయలేని భారం

## ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి ప్రజా రక్షకుడిగా జగన్ ఫోజు :

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

వైసీపీ హయాంలో విద్యార్థులు, ఉపాధ్యాయులపై మోయలేని భారాన్ని పెట్టి విద్యా వ్యవస్థను నాశనం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. జగన్ కన్నా మహానటుడు ఎవరున్నారని ప్రశ్నించారు. పదే పదే అబద్దాలు చెప్పడంతోపాటు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి కూడా ప్రజా రక్షకుడిగా ఫోజు పెట్టడం జగన్ లాగా ఎవరికైనా సాధ్యమవుతుందా అని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచకపాలన సాగించి ఇప్పుడేమో ఏమీ జరగక్కున్నా మొసలి కన్నీరు కార్చడం ఆయనకు మాత్రమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను దారిలో పెట్టి రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న శ్రమను జగన్ నటన అంటుంటే ప్రజలంతా ఆయనను ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఆయన చేతకాని తనం వల్లే పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతాలు ఘోరంగా పడిపోయాయని చెప్పారు. గాడితప్పిన విద్యా వ్యవస్థను యువ నేత నారా లోకేష్ అహర్నిషలు కష్టపడి దారిలో పెడుతుంటే చూసి సహించలేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా నటించడం మానేసి కూటమి ప్రభుత్వం మాదిరిగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడటం జగన్ రెడ్డి నేర్చుకోవాలని అన్నారు. లేకుంటే ఇప్పటికి లెవెన్ రెడ్డిగా ఉన్న పెద్ద జీరో రెడ్డిగా మారిపోతావు...తస్మాస్ జాగ్రత అని హెచ్చరించారు.వ్యవస్థలను నిర్వీర్యం చేశారు: మంత్రి కింజరాపు అచ్చెనాయుడు పార్వతీపురం మన్యం జిల్లా: గత ఐదు సంవత్సరాల్లో వ్యవస్థలను నిర్వీర్యం చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెనాయుడు ఆరోపించారు. మన్యం జిల్లాలో అచ్చెనాయుడు సోమవారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు పాల్గొన్నారు. నరిసిపురం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల



వేసి కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెనాయుడు మీడియాతో మాట్లాడుతూ...విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీటి, సాగునీటిపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అధికారుల సమీక్షాలో మంత్రి అచ్చెనాయుడు కీలక సూచనలు చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది కానీ సేవలు అందించేందుకు అధికారులు కరువయ్యారని అన్నారు. గిరిశికర గ్రామాలకు రానున్న రెండు సంవత్సరాల్లో కనీసం అంబులెన్స్‌లు వెళ్లేందుకు రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో సమీక్ష చేసిన చిల్లిగవ్వ నిధులు లేవని అన్నారు. నిధులు వచ్చే విధంగా కార్యాచరణ చేపెడతామని మంత్రి కింజరాపు అచ్చెనాయుడు పేర్కొన్నారు.

# కుప్ప కూలిన నిరంకుశత్వం

**మొన్న అఫ్ఘానిస్థాన్, నిన్న శ్రీలంక, బంగ్లాదేశ్ ..ఇప్పుడు సిరియా.**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజాపోరాటాలకు భయపి పాలకులు పలాయనం చిత్తగించారు. దేశం విడిచి పరారయ్యారు. తాజాగా సిరియాలో దశాబ్దాల అసద్ పాలన అంతమైంది. డమాస్కస్ రెబెల్స్ హస్తగతమైంది. అధ్యక్షుడు బషర్ అల్-అసద్ కుటుంబంతో సహా రష్యా పారిపోయాడు. గత నెల 27 నుంచి క్రమంగా సిరియాలోని నగరాలు, గ్రామాలను ఆధీనంలోకి తెచ్చుకుంటున్న హయాత్ తహ్రీర్ అల్ షమ్ (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని రెబెల్స్.. శనివారం కీలకమైన అలెప్పో, హమా, హోమ్స్, అల్-కమల్, డెయిర్ ఎజోర్ నగరాలతోపాటు.. ఉత్తర సిరియాను ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం రాజధాని నగరాన్నిముట్టడించిన పూర్తిస్థాయిలో ఆధీనంలోకి తెచ్చుకుంది. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి సంబురాలు జరుపుకున్నారు. తరువాత రెబెల్స్ తమ విజయ ప్రకటన చేశారు. అసద్ పలాయనంతో.. తిరుగుబాటుదారులు సిరియా తమ వశమైందంటూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. 'నిరంకుశ పాలకుడు అసద్ దేశాన్ని వీడాడు. సిరియాకు విముక్తి లభించింది. సిరియా ఇప్పుడే స్వేచ్ఛావాయువులను పీల్చనుంది. సిరియాలో కొత్త శకం ప్రారంభమైంది. విదేశాల్లో తలదాచుకుంటున్న సిరియన్లు 'స్వేచ్ఛాయుత సిరియా'కు తిరిగి రావాలని కోరుతున్నాం' అని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. రెబల్స్ ఒకటి రెండు రోజులలో కొత్త ప్రభుత్వాన్ని ప్రకటించే అవకాశాలున్నట్లు సిరియా వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అంతర్యుద్ధంతో సిరియా దెబ్బతిన్నదని, పునర్నిర్మాణానికి చాలా సమయం పడుతుందని వివరించాయి. పశ్చిమదేశాలు, అమెరికా సాయం లేనిదే అది సాధ్యం కాదని, ఒకవేళ కొత్త సర్కారు ఇస్లామిక్ అతివాద ధోరణులను ప్రదర్శిస్తే.. ఆ దేశాలు సహకరించే అవకాశాలు అంతంతమాత్రమేనని పేర్కొన్నాయి. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలు ఒకవేళ సాయం చేసినా.. పరిమితంగానే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశాయి. తిరుగుబాటు నాయకుడు అబూ మహమ్మద్ అల్-గోలానీని ప్రభుత్వాధినేతగా ప్రకటించే అవకాశాలున్నట్లు తెలిపాయి. మరోవైపు.. తాము ఇంతకాలం ప్రభుత్వం చెప్పినట్లు వార్తలు రాశామని, అది తమ తప్పు కాదని సిరియా పత్రికలు, వార్తాసంస్థలు రెబెల్స్‌కు సందేశాన్ని పంపాయి. తాము ప్రజల పక్షాన ఉంటూ.. నవ సిరియా నిర్మాణానికి సహకరిస్తామని, గత సర్కారు హయాంలో వార్తలు రాసిన జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు వద్దని విజ్ఞప్తి చేశాయి. అసద్ పాలన అత్యంత క్రూరంగా సాగిందని చెబుతారు. సొంత ప్రజలపైనే రసాయన, సిలిండర్ దాడులు చేయించిన అపఖ్యాతిని మూటగట్టుకున్నాడు. జైళ్లలో అమానుషంగా మరణ శిక్షలను విధించేవాడని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2016లోనే ఆరోపించింది. అమ్నెస్టీ తమకు 2011-15 మధ్యకాలానికి సంబంధించిన అరాచకాల వివరాలే అందాయని, ఆ తర్వాత డేటా దొరకలేదని పేర్కొంది. ఈ మధ్యకాలంలోనే అధికారికంగా లక్ష మందికి మరణ శిక్షలు విధించినట్లు పేర్కొంది. అనధికారికంగా ఈ సంఖ్య 3 లక్షల దాకా ఉంటుందని అంచనా. ఒక్క సాయ్‌డాన్‌యా జైలులోనే.. అధికారికంగా 30 వేల మంది ఖైదీలు మరణశిక్షకు గురయ్యారు. ఈ దారుణాలకు మారుపేరు సాయ్‌డాన్‌యా జైలు అని మాజీ ఖైదీలు చెబుతుంటారు. ఇదిలావుంటే, అసద్ దేశాన్ని వీడి పారిపోయాడన్న వార్తతో.. ఆదివారం మధ్యాహ్నం ప్రజలు డమాస్కస్ వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకొన్నారు. దేవుడి కరుణతో నిరంకుశ పాలన నుంచి తమకు విముక్తి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో.. రాజధాని నగరంలో లూటీలు కూడా జరిగాయి. అధ్యక్ష భవనంలోకి చొరబడ్డ ప్రజలు..దొరికిన వస్తువును దొరికినట్లు దోచుకున్నారు. రక్షణ శాఖ ఆఫీసులో కూడా లూటీ జరిగినట్లు వార్తలొచ్చాయి. సిరియా సెంట్రల్ బ్యాంక్‌లో కరెన్సీ కట్టలున్న డబ్బాలను కూడా పౌరులు ఎత్తుకెళ్లడం కనిపించింది. తర్వాత తిరుగుబాటు దారులు డబ్బులకు కాపలాగా ఉన్నారు. మరోవైపు, సిరియా పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇజ్రాయెల్-సిరియా సరిహద్దుల్లో తన సైన్యాన్ని మోహరించింది.



# అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు

**రాహుల్ అదానీతో వ్యతిరేకిస్తే.. రేవంత్ అదానీతో జట్టు**

**మేము అక్రమాలను బయటపెడుతామనే అడ్డుకుంటున్నారు : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

అదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే, రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. అదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయమన్నారు. వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు అని హరీశ్‌రావు తెలిపారు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు అదానీ, మోడీ బాయి బాయి అనే స్లోగన్స్ తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి..? నువ్వు తప్పు చేసినవు కాబట్టే మేం ప్రశ్నిస్తామని మీరు భయపడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



# బ్లాక్ లీడర్‌ను ఏకాభ్రిప్రాయంతో ఎన్నుకుంటాం : తేజస్వీయాదవ్

**పాట్నా, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు. మరోవైపు 'ఇండియా' కూటమికి నేతృత్వం వహించడంపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఆసక్తి చూపారు. బెంగాల్ సీఎం పదవిని నిర్వహిస్తూనే 'ఇండియా' బ్లాక్ బాధ్యతలను కూడా చేపట్టగలనని అన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ కూడా దీనికి మద్దతిచ్చారు. మమతా బెనర్జీ సమర్థురాలని, 'ఇండియా' బ్లాక్‌కు నేతృత్వం వహించే హక్కు ఆమెకు ఉందని అన్నారు.



# నందికొట్కూరులో దారుణ ఘటన

**ప్రేమించలేదని బాలికపై ఆక్రోశం**

**పెట్రోల్ పోసి తగులబెట్టిన యువకుడు**

**నంద్యాల,డిసెంబర్9తెలుగు వెలుగు:**

నంద్యాల జిల్లా నందికొట్కూరులో దారుణం చోటుచేసుకుంది. మరో ప్రేమోన్మాది చర్యకుఎ యువతి బలయ్యింది. ప్రేమించలేదనే కారణంతో బాలికపై యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాలిక మృతిచెందింది. యువకుడికి మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం సామర్లకోటకు చెందిన బాలికను కలుగొట్లకు చెందిన యువకుడు రాఘవేంద్ర (21) కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఆమెను నందికొట్కూరులోని అమ్మమ్మ ఇంటికి పంపారు. ఆరు నెలల క్రితం యువకుడు అక్కడికి వచ్చాడు. దీంతో ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చేరవేశారు. బాలిక స్నేహితులు ఎవరు వచ్చినా ఇంటికి రానివ్వొద్దని వారు సూచించారు. అయితే ఆదివారం అర్ధరాత్రి దాటాక ఆ రాఘవేంద్ర మళ్లీ వచ్చాడు. చదువుకునే గదిలో బాలిక నిద్రిస్తుండగా డోర్ కొట్టాడు. డోర్ తెరవడంతో లోపలికి వెళ్లి గడియపెట్టాడు. ఆ తర్వాత కాసేపటికి బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు పెడుతూ అక్కడికక్కడే మృతిచెందింది. యువకుడికీ మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. అతడు గడియ తీసి పారిపోతుండగా కుటుంబసభ్యులు, స్థానికులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయాలతో ఉండటంతో రాఘవేంద్రను 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# నోయిడా విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్

**న్యూఢిల్లీ, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. సోమవారం మధ్యాహ్నం 1.31 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేపై విమానాన్ని ల్యాండ్ చేసిన చరిత్ర సృష్టించింది. ఢిల్లీ నుంచి తొలి వాణిజ్య విమానం కేవలం పది నిమషాల్లోనే నోయిడా ఎయిర్‌పోర్ట్‌లోని ఫ్లయింగ్ జోన్‌కు చేరుకున్నది. ఒకటిన్నర గంటల పాటు విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సక్సెస్‌ఫుల్‌గా ఫ్లైట్ ల్యాండింగ్‌తో రెండున్నర దశాబ్దాల ప్రయత్నాల తర్వాత విమానాశ్రయ చరిత్రలో మరో విజయం నమోదైంది. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనన్‌లతో సెల్యూట్ చేశారు. ఇండిగోకు చెందిన ఏ320 విమానం రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంలో ప్రభుత్వ సీనియర్ అధికారులతో పాటు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి సైతం ఉన్నారు. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వే ట్రయల్‌కు డీజీసీఏ డిసెంబర్ 15 వరకు డెడ్‌లైన్ విధించింది. అంతకు ముందు ట్రయల్ రన్‌కు నవంబర్ 30న నిర్ణయించగా.. డీజీసీఏ తనిఖీల నేపథ్యంలో గడువును పొడిగించారు. విమానాశ్రయంలో క్యాట్-1, క్యాట్-3 డివైజెస్‌ను అమర్చారు. దాంతో పొగమంచులో విమానం ఎత్తు, విజిబులిటీ గురించిన సమాచారాన్ని అందిస్తాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ సైతం ఇన్‌స్టాల్ చేశారు. విమానం బీచ్ కింగ్ ఎయిర్ 360 ఈఆర్ ద్వారా అక్టోబర్ 10 నుంచి 14 వరకు పరీక్షించారు. దట్టమైన పొగమంచు, చీకట్లో కూడా విమానాలను ల్యాండ్ సులభంగా చేసేందుకు వీలుంటుంది.విమానాశ్రయంలో 3900 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడెల్పుతో తొలి రన్‌వే పూర్తయ్యింది. రన్‌వేపై మార్కింగ్, లైటింగ్ పనులు పూర్తయ్యాయి. నోయిడా విమానాశ్రయం తొలి దశలో 1,334 హెక్టార్లలో నిర్మిస్తున్నారు. సంవత్సరానికి 1.2కోట్ల మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఈ విమానాశ్రయాన్ని నాలుగు దశల్లో విస్తరిస్తారు. 2050 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 7కోట్ల మంది సేవలు అందిస్తుంది. త్వరలోనే ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 6వ తేదీ తర్వాత విమాన సర్వీస్‌ల బుకింగ్స్ మొదలవనున్నాయి. ఏప్రిల్ 17 నాటికి ఎయిర్‌పోర్ట్ నుంచి వాణిజ్య విమానాలు ప్రారంభమవుతాయి.



# ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం

**వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు కూడా రావు : హోంమంత్రి వంగలపూడి అనిత**

**విజయవాడ,డిసెంబర్9 తెలుగు వెలుగు:**



వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా రావని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం విజయవాడలోని సబ్‌జైల్‌ను పరిశీలించారు. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రావడం జరిగిందని, మౌలిక వసతులపై ఆరా తీశామని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. జైలుఅధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని త్వరలో చర్యలు తీసుకుంటానమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తప్పులు బయటపడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి తన స్థాయి.. వయసును మరిచిపోయి నోటికొచ్చినట్లు చిల్లరగా మాట్లాడుతున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని.. ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. విజయసాయి ఎన్ని రకాలుగా సీఎం చంద్రబాబును తిట్టినా.. బురద జల్లినా.. పవన్ కల్యాణ్‌కు.. తమకు మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నించినా.. ఏం చేసినా.. 'నిన్ను మాత్రం వదిలిపెట్టేదిలేదని' హోంమంత్రి హెచ్చరించారు. విజయసాయి రెడ్డి ఎంతమంది వద్దకు వెళ్లి ఎన్ని రకాలుగా మాట్లాడినా, తన గురించి విమర్శలు చేసినా ఏం భయపడేదిలేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ప్రజల సొమ్ము తిన్నారని, ఆస్తులు కొల్లగొట్టారని.. ఈ అంశాలపై విచారణ జరుగుతోందని అన్నారు. ఏ తప్పు చేయకపోతే విజయసాయి రెడ్డికి భయమెందుకు.. ధైర్యంగా ముందుకొచ్చి విచారణ చేసుకోమని చెప్పాలన్నారు. అవన్నీ వదిలేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అనిత మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని.. అవన్నీ వదిలేసి టాపిక్‌ను డైవర్టు చేసే విధంగా మీడియా ముందు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదే విధంగా వైఎస్సార్‌సీపీ నేతలు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా రావని హోంమంత్రి అనిత జోష్యం చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. నిందుతులను వదిలిపెట్టేదిలేదని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్‌కు పోలీస్ స్టేషన్‌లో రాచమర్యాదలపై ఓ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకున్నామని హోంమంత్రి తెలిపారు.

# రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు..

**జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన**

**న్యూఢిల్లీ, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.



# నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు

**ముంబై, డిసెంబర్9 తెలుగు వెలుగు:**

రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు దక్కింది. ఇండియా బిజినెస్ లీడర్ అవార్డులను శనివారం ముంబైలో అందజేశారు. ఔట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు బ్రాండ్ ఇండియా అవార్డును నీతా అంబానీ గెలుచుకున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది.నీతా అంబానీ ఓ విజినరీ వ్యక్తి అని, ఆమె దాతృత్వానికి ప్రతీక అని, కళాపోషకురాలు అని, లక్షలాది మందికి ఆమె దిక్సూచి లాంటి వ్యక్తి అని రిలయన్స్ సంస్థ తన ట్వీట్‌లో తెలిపింది. అన్ని అంశాల్లోనూ ఆమెకు నాయకత్వ లక్షణాలు ఉన్నట్లు చెప్పింది. అనేక పాత్రలను ఆమె ఈజీగా పోషించగలదని వెల్లడించింది. అణగారిన వర్గాలకు విద్యను అందించడం.. సామాజిక స్పృహ కలిగి ఉన్న వ్యక్తి అని రిలయన్స్ సంస్థ పేర్కొన్నది. భారతీయ కళలు, సంస్కృతికి ఆమె అనేక సేవలు చేశారు. నీతా ముఖేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ద్వారా ఆమె కళలకు ఓ ప్లాట్‌ఫాం క్రియేట్ చేసినట్లు అవార్డుల బృందం పేర్కొన్నది.



# పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

## మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్9తెలుగు వెలుగు:**

పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించకపోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.



# మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. డిసెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.



# తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు

### 9, 10 తరగతుల సిలబస్ లో స్వల్ప మార్పు

### నిబంధనను 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**




10 తరగతి మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.. తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు తెలుగును ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.

# ఐసిస్ శిబిరాలపై అమెరికా దాడులు

### అధికారికంగా ప్రకటించిన అమెరికా

### ఐసిస్ మళ్లీ బలపడకుండా దాడి చేశామన్న జో బైడెన్

### సిరియాలో అనూహ్య పరిణామాలు

### సిరియా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న భారత్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సిరియాలో అనూహ్యమైన పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. తిరుగుబాటు దళాలు రాజధాని దమాస్కస్ నగరాన్ని స్వాధీనం చేసుకోవడంతో ఆ దేశ అధ్యక్షుడు బషర్ అల్ అస్సాద్ కుటుంబాన్ని తీసుకొని రష్యాకు పారిపోయినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ పాలనకు ముగింపు పడింది. కాగా సిరియాలో అంతర్యుద్ధం పరిస్థితులను అదునుగా భావించిన అగ్రరాజ్యం అమెరికా ఉగ్రవాద సంస్థ ఐసిస్ స్థావరాలపై దాడులు మొదలు పెట్టింది. అస్సాద్ రష్యాకు పారిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే ఐసిస్ లక్ష్యాలపై ఆదివారం డజన్ల కొద్దీ దాడులు చేసింది. దేశంలో నెలకొన్న అంతర్యుద్ధ పరిస్థితులను అవకాశంగా మలచుకొని తిరిగి బలపడాలని ఐసిస్ చూస్తోందని, తాము అలా జరగనివ్వబోమని, 'స్పష్టమైన ఆలోచన'తో ఐసిస్ లక్ష్యాలపై దాడులు జరిపామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్ష భవనం నుంచి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా ఐసిస్ స్థావరాలపై ఆదివారం దాడులు జరిపామని, తమ యుద్ధ విమానాలు డజన్ల కొద్దీ శిబిరాలను తాకాయని యూఎస్ మిలిటరీ నిర్ధారించింది. బీ-52, ఎఫ్-15, ఏ-10తో పాటు యూఎస్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానాలను ఉపయోగించి సెంట్రల్ సిరియాలోని 75కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. కాగా సిరియాలో అధ్యక్షుడు అస్సాద్ పాలన పతనమవ్వడం న్యాయమేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. దీర్ఘకాలంగా బాధపడుతున్న సిరియా ప్రజలకు ఇది చారిత్రాత్మక అవకాశమని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు బషర్ అల్ అస్సాద్, అతడి కుటుంబం రష్యా పారిపోయి అక్కడ ఆశ్రయం పొందినట్లు కథనాలు వెలువడుతున్నాయి. కాగా గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ కుటుంబ పాలనపై ఇస్లామిస్ట్ హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టీఎస్) అనే గ్రూపు మెరుపు దాడికి తెగబడింది. అమెరికా మద్దతున్న ఈ గ్రూపు దళాలు 11 రోజుల్లోనే సిరియాను తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. మరోవైపు పశ్చిమాసియాలో ఎప్పటి నుంచో సంక్షుభిత పరిస్థితులు ఉన్న దేశాల్లో సిరియా ఒకటి. సుదీర్ఘకాలంగా ఇక్కడ



అంతర్యుద్ధం నడుస్తోంది. తిరుగుబాటుదారులకు భయపడి దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం సిరియాలో నెలకొన్న సంక్షోభానికి పరాకాష్ఠ. అంతర్జాతీయ సమాజం సిరియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తోంది. తాజాగా, సిరియా అంశంపై భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సిరియాలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. సిరియాలో మళ్లీ స్థిరత్వం నెలకొనాలని కోరుకుంటున్నామని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. సిరియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, ఐక్యతను పరిరక్షించుకునేందుకు అక్కడి అన్ని పార్టీలు కలసికట్టుగా పనిచేయాలని సూచించింది. అంతిమంగా సిరియా ప్రజల మనోభావాలకు అనుగుణంగా శాంతిస్థాపన జరగాలని, ఆ మేరకు రాజకీయ ప్రక్రియ ఉండాలని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇక, సిరియాలో ఉన్న భారత పౌరుల భద్రత కోసం, రాజధాని డమాస్కస్ నగరంలోని భారత దౌత్య కార్యాలయాన్ని అన్ని వేళలా తెరిచి ఉంచుతున్నట్టు ఆ ప్రకటనలో వెల్లడించింది.

# కొచ్చికి వెళ్తున్న విమానం... చెన్నైలో ల్యాండింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్9 తెలుగు వెలుగు :**

100 మంది ప్రయాణికులతో కేరళలోని కొచ్చి బయల్దేరిన ఓ ప్రైవేట్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని చెన్నైలో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులు, సిబ్బంది సహా మొత్తం 117 మందితో ఓ ప్రైవేట్ విమానం సోమవారం చెన్నై నుంచి కొచ్చి బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని తిరిగి చెన్నైకి మళ్లించారు. అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. అందులోని ప్రయాణికులు, సిబ్బంది సేఫ్‌గానే ఉన్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.




# చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

### తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

### చెన్నమనేనికి రూ.30 లక్షల జరిమానా విధింపు

**హైదరాబాద్,డిసెంబర్9తెలుగు వెలుగు:**

వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది.చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.



# దేశంలో కలకలం రేపుతున్న బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, డిసెంబర్9 తెలుగు వెలుగు :**

దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ఉదయం దేశ రాజధాని ఢిల్లీలోని ఏకంగా 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని ఓ హెూటల్‌కు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గణేష్‌పేట్ కాలనీ ప్రాంతంలో గల హెూటల్ ద్వారకామాయికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. అందులోని సిబ్బందిని బయటకు పంపించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని నాగ్‌పూర్ పోలీస్ డీసీపీ రాహుల్ మక్నికర్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. కాగా, సోమవారం ఉదయం ఢిల్లీలోని 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూల్ సహా మొత్తం 44 పాఠశాలలకు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఆయా పాఠశాలల ఆవరణలో బాంబులు అమర్చినట్లు ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదని పోలీసులు తెలిపారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ బెదిరింపులు వచ్చినట్లు గుర్తించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




# ఇంట్లో పేలుడు ముగ్గురు మృతి

**కోల్‌కతా,డిసెంబర్9 తెలుగు వెలుగు :**

ఒక ఇంట్లో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు. మృతులను మామున్ మొల్లా, సకీరుల్ సర్కార్, ముస్తాకిన్ షేక్‌గా గుర్తించినట్లు చెప్పారు. మామున్ మొల్లా ఇంట్లో దేశీయ బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాంబులు పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690